# Taruna Kantula Jimme

Singer: Vijaya Vipanchi

## TELUGU

తరుణకాంతులు జిమ్మె అరుణ కేతనము

గురువు మనకిదె త్యాగ గుణ నికేతనం || తరుణకాంతులు ||

ఇది పునీత ధ్వజము ఇది పురాతనము

ఇది నిత్య నూతనము  ఇది సనాతనము

ఇది కర్మసాక్షి మనకిది ఆత్మసాక్షి

ఇది చరిత్రకు సాక్షి ఇది లోకసాక్షి  || తరుణకాంతులు ||

నింగి నెలకు వచ్చి నిలుచునో యనగ

పొంగారు బంగారు రంగులో గలసె

వేనకు వేలుగా వీర శేఖరులు

ప్రాణాలు బలి ఇడిన రక్త తర్పణము

సాధుపుంగవుల కాషాయాంబరముల

గాధాలహరి నేర్పగల సమర్పణము  || తరుణకాంతులు ||

Generated by Vijayavipanchi